విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.04-06-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.

1/388- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఆన్సారీ సెల్లార్ పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టు ది.31-5-2011తో ముగియుచున్నది. సదరు పార్కింగ్ స్థలమును ఒక సంవత్సరము కాలముపాటు అనగా ది.01-06-2011 నుండి 31-5-2012 వరకు లీజుకిచ్చుటకుగాను ది.04-05-2011న బహిరంగ వేలము నోటీసు ఆంధ్ర భూమి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు వేలము నోటీసు ప్రకారము ది.13-05-2011న టెండర్-కం-బహిరంగ వేలము నిర్వహించగా ఈ దిగువ తెలిపిన టెండరుదారులు నిర్ణయింపబడిన E.M.D మొత్తమును చెల్లించి టెండరు నందు పాల్గొనియున్నారు. వివరములు:-

| Sl. No | Name of the Tenderer Sarvasri | Offset value fixed by the office Rs. | Amount offered in Tender Rs. | Amount offered in Open auction Rs. | E.M.D Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1 | Sri.S.Ramesh | 2,97,232/- | 2,99,999/- | 3,05,000/- | 75,000/- |
| 2 | Sri.Y.N.Malleswara Rao | 2,97,232/- | 3,15,999/- | 3,08,500/- | 75,000/- |
| 3 | Sri.U.Ramana | 2,97,232/- | 3,12,999/- | 3,10,000/- | 75,000/- |
| 4 | Sri.S.Prabhudas | 2,97,232/- | 3,03,333/- | 3,06,500/- | 75,000/- |
| 5 | Sri.P.Durga Rao | 2,97,232/- | 3,00,333/- | -0- | 75,000/- |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చు టెండరు మొత్తము రూ.3,15,999/- ఆఫరు చేసిన శ్రీ వై.యన్.మల్లేశ్వర రావు గారికి ది.01-06-2011 నుండి 31-05-2012 వరకు అన్సారీ సెల్లార్ పార్కింగ్ వసూలు చేయు కాంట్రాక్టును ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.ఎన్2-4050/2003)

2/389- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఈ దిగువ తెలిపిన కాంప్లెక్సులలో ఖాళీగా వున్న షాపులను భర్తీ చేయుటకుగాను టెండరు-కం-ఓపెన్ ఆక్షను నోటీసు ది.4-3-2011 తేదీన ఈనాడు దినపత్రికలో ప్రచురించడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.18-3-2011న సాయంత్రము గం.4.00లకు ఎస్టేట్ ఆఫీసరు i/c., గారి సమక్షమున బహిరంగ వేలము నిర్వహించబడినది. కాంప్లెక్సుల వారీగా వివిధ షాపులకు అందిన టెండరులను పరిశీలించిన పిదప పోటీ వున్న షాపులకు బహిరంగ వేలము గుడ్‌విల్‌పై నిర్వహించబడినది. టెండరుదారులు సీల్డు టెండర్ల నందు మరియు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము ఆఫరు చేసిన వారి వివరములు ఈ క్రింది స్టేట్‌మెంట్ నందు చూపడమైనది.

| Sl. No. | Shop No. | Shop Extent in Sq.Ft. | Rent per month | Name of the highest bidder Sarvasri: | Good will fixed by the office Rs. | Good will offered by the tenderer Rs. | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| | **M.K.Baig Shopping Complex:** | | | | | | |
| 1 | 5 | 60 | 150 | SK.Bashir | 1000 | 41500 | Good will offered in open auction |
| 2 | 7 PHC | 60 | 150 | Sk.Subhani | 1000 | 10000 | Good will offered in open auction |

పై తెల్పిన స్టేట్‌మెంటులోని టెండరుదారులను బ్యాలెన్స్ గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయబడినవి. ఆర్థిక సంవత్సరము ముగింపు కారణమున రెవిన్యూ కలెక్షన్స్ నిమిత్తం ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను, పైన తెలిపిన టెండరులపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగాను మరియు సదరు షాపులను స్వాధీనము చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.322, తేది: 5-5-2011 నందు "వాయిదా వేయుచూ 12 సం.ముల పైబడి రెన్యూవల్ చేయుటకు గల కారణములతో సమావేశము నందు ప్రవేశ పెట్టవలసినదిగా" తీర్మానించియున్నారు.

కాని ఈ ఫైల్ నందు పైన తెలిపిన వివిధ కాంప్లెక్సులలోని ఖాళీ షాపులను భర్తీ చేయుటకు బహిరంగ వేలము నిర్వహించబడి హెచ్చు మొత్తము గుడ్‌విల్ ఆఫరు చేసిన టెండరుదారులకు సదరు షాపులను కేటాయించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది. గుడ్‌విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలసినదిగా పై తెలిపిన టెండరుదారులకు నోటీసులు జారీ చేయబడినందున, సదరు మొత్తములు చెల్లించిన టెండరుదారులకు షాపులను స్వాధీనము చేయుట జరిగినది. ఆఫీసు వారు తీసుకున్న చర్యను H.M.C Act 148 ప్రకారము స్థాయీ సంఘము వారి అనుమతి పొందవలసియున్నది. ఖాళీ షాపులను లీజుకిచ్చుటకు కూడా స్థాయీ సంఘము వారి అనుమతి పొందవలసియున్నది.

ఈ షాపులన్నియు మొదటిసారిగా కేటాయించుచున్నందున, పైన తెలిపిన కారణము వర్తించనందున, పైన తెలిపిన టెండరులపై ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటీఫై చేయవలసినదిగాను మరియు సదరు షాపులను స్వాధీనము చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N2-113140/2011)

3/390- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన దర్శిపేట షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితిని మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్. నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

Darsipet Shopping Complex:-

| Sl. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | M.Lakshmi Kumari | 10-5-2011 | 550 | 183 | 733 | 73 | 11-5-2011 to 10-5-2014 |

కావున పైన ఉదహరించిన షాపు లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. అందుపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.317, తేది.5-5-2011లో ఈ క్రింద విధముగా తీర్మానించియున్నారు.

"వాయిదా వేయుచూ 12 సంవత్సరముల పైబడి రెన్యూవల్ చేయుటకు గల కారణములతో సమావేశము నందు ప్రవేశ పెట్టవలసినదిగా తీర్మానించడమైనది".

ఈ సంధర్భములో తెలియజేయునదేమనగా, సదరు షాపు నెం.2 శ్రీమతి యం.లక్ష్మి కుమారి గారికి లీజుకిచ్చి ఇప్పటికి 3 సంవత్సరముల మాత్రమే అయినది. కావున సదరు షాపు నెం.2 లీజు కాలపరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించిచున్న అద్దెను 33 1/3% చొప్పున పెంచుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు చదవడమైనది. (N3-14768/2000)

4/391- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఈ దిగువ తెలిపిన కాంప్లెక్సులలో ఖాళీగా వున్న షాపులను భర్తీ చేయుటకు గాను టెండరు-కం-ఓపెన్ ఆక్షను నోటీసు ది.4-3-2011 తేదీన ఈనాడు దినపత్రికలో ప్రచురించడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.18-3-2011న సాయంత్రము గం.4.00లకు ఎస్టేట్ ఆఫీసరు i/c.,గారి సమక్షమున బహిరంగ వేలము నిర్వహించబడినది. కాంప్లెక్సుల వారీగా వివిధ షాపులకు అందిన టెండరులను పరిశీలించిన పిదప పోటీ వున్న షాపులకు బహిరంగ వేలము గుడ్‌విల్ పై

నిర్వహించబడినది. టెండరుదారులు సీల్డు టెండర్ల నందు మరియు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము ఆఫరు చేసిన వారి వివరములు ఈ క్రింది స్టేట్‌మెంట్ నందు చూపడమైనది.

| S. No. | Shop No. | Shop Extent in Sq.Ft. | Rent per month | Name of the highest bidder Sarvasri: | Good will fixed by the office Rs. | Good will offered by the tenderer Rs. | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| | **N.T.R.Shopping Compelx:** | | | | | | |
| 1 | 54 | 209 | 4725 | T.Srinivasa Rao | 800000 | 18,75,969-99 | Good will offered in Sealed Tender. |
| 2 | 72 | 209 | 5041 | Ch.Suresh | 300000 | 15,00,000-00 | Good will offered in open auction. |
| | **N.T.R.Complex Cellar Shops:** | | | | | | |
| 3 | C1 | 90 | 2000 | M.Jaya Prada | 100000 | 6,40,000-00 | Good will offered in open auction. |
| 4 | C3 | 90 | 2000 | Bhavar Lal Bhati | 100000 | 8,40,000-00 | Good will offered in open auction. |
| 5 | C4 | 90 | 2000 | Pathan Javeed Khan | 100000 | 11,00,000-00 | Good will offered in open auction. |
| 6 | C5 | 90 | 2000 | V.Savitri | 100000 | 11,60,000-00 | Good will offered in open auction. |
| 7 | C7 | 90 | 2000 | Pathan Javeed Khan | 100000 | 11,10,000-00 | Good will offered in open auction. |
| 8 | C9 | 90 | 2000 | G.Siva Reddy | 100000 | 12,60,000-00 | Good will offered in open auction. |
| 9 | C10 | 90 | 2000 | V.Bhanu Prakash | 100000 | 11,20,000-00 | Good will offered in open auction. |
| 10 | C11 | 90 | 2000 | P.Bharat Kumar | 100000 | 11,25,000-00 | Good will offered in open auction. |
| 11 | C12 | 90 | 2000 | M.Sudhakar | 100000 | 12,50,000-00 | Good will offered in open auction. |
| | **Darsipet Shopping Complex:** | | | | | | |
| 12 | 11 | 55 | 550 | A.Narayanarao | 2500 | 2,600-00 | Single Tender. Good will offered in Sealed Tender. |
| 13 | 12 | 55 | 550 | A.Narayanarao | 2500 | 2,600-00 | Single Tender. Good will offered in Sealed Tender. |
| | **Krishnalanka Shopping Complex:** | | | | | | |
| 14 | 14 | 68.4 | 2559 | Sk.Mastan Vali | 10000 | 16,000-00 | Good will offered in open auction. |
| | **Brahmanandareddy Shopping Complex:** | | | | | | |
| 15 | 4 | 180 | 1500 | Mohammad Mustaik | 15000 | 40,000-00 | Good will offered in open auction. |
| 16 | 12 | 180 | 1500 | K.V.Rajasekhar | 15000 | 80,500-00 | Good will offered in open auction. |
| 17 | 39 | 80 | 300 | N.Sambasiva Rao | 5000 | 27,500-00 | Good will offered in open auction. |

పై తెల్పిన స్టేట్‌మెంటులోని టెండరుదారులను బ్యాలెన్స్ గుడ్‌విల్ మరియు 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతికి లోబడి నోటీసులు జారీ చేయబడినవి. ఆర్థిక సంవత్సరము ముగింపు కారణమున రెవిన్యూ కలెక్షన్స్ నిమిత్తం ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను, పైన తెలిపినటెండరుదారులు సమర్పించిన టెండరులపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగాను మరియు సదరు షాపులను స్వాధీనము చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.No.N3-4618/96)

5/392 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఎన్.టి.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్ మరియు దర్శిపేట షాపింగ్ కాంప్లెక్సు నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాల పరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్. నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము

చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

**N.T.R.Shopping Complex:-**

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 53 | Mukesh Kumar | 29-6-2011 | 4725 | 1575 | 6300 | 630 | 30-6-2011 to 29-6-2014 |
| 2 | 9 | M.V.Suresh | 3-7-2011 | 4201 | 1400 | 5601 | 560 | 4-7-2011 to 3-7-2014 |
| 3 | 51 | Sd.Mohammad Ali | 31-7-2011 | 4725 | 1575 | 6300 | 630 | 1-8-2011 to 31-7-2014 |
| 4 | 98 | Uppu Srinu | 17-7-2011 | 1537 | 512 | 2049 | 205 | 18-7-2011 to 17-7-2014 |
| 5 | LGF11 | B.Pradeep Kumar | 27-7-2011 | 5600 | 1867 | 7467 | 747 | 28-7-2011 to 27-7-2014 |
| 6 | LGF13 | M.Sivalinga Prasad | 8-6-2011 | 4953 | 1651 | 6604 | 661 | 9-6-2011 to 8-6-2014 |
| 7 | 70 | Budarala Veera Babu | 31-12-2009 | 1513 | 504 | 2017 | 202 | 1-1-2010 to 31-12-2012 |

**Darsipet Shopping Complex:-**

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | Y.Balarama Krishna | 31-7-2011 | 730 | 243 | 973 | 97 | 1-8-2011 to 31-7-2014 |

పై తెల్పిన షాపుల లీజులు 12 సం.ముల లోపుననే వున్నవనియూ, కావున పైన ఉదహరించిన షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.No.N3-4618/96)

6/393- శ్రీపాతూరి వెంకట రమణ మూర్తి వారి యొక్క దరఖాస్తు తేది:2-5-2011 నందు సి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సులోని క్యాంటీన్ బ్లాక్ నందు తాను మరియు శ్రీ ఆలపాటి శ్రీరాం గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ ఆలపాటి శ్రీరాం గారు అనారోగ్య కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు క్యాంటీన్ బ్లాక్‌ను తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ ఆలపాటి శ్రీరాం గారు వారి యొక్క దరఖాస్తు తేది.2-5-2011 నందు సదరు క్యాంటీన్ బ్లాక్‌ను శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387, తేది:8-02-2001 ననుసరించి శ్రీపాతూరి వెంకట రమణ మూర్తి గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.80,911/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు వెరశి రూ.19,41,864/-లు డి.డి.నెం.1) 621468, 2) 621469, 3) 621470, 4) 621474; తేది:28-04-2011న (బి.ఏ.నెం.361 నుండి 364 వరకు; తేది:13-5-2011) S.B.I. చలానా నెం.01000 తేది: 3-6-2011న చెల్లించినారు. 2.పార్టరర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకార పత్రము ఇచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారు సి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్‌లోని క్యాంటీన్ బ్లాక్‌నకు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము ముగింపు నాటికి

గల నెలసరి అద్దె రూ.80,911/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు క్యాంటీన్ బ్లాకునకు 5/2011 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారు సదరు క్యాంటీన్ బ్లాక్ నందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో సి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సులోని క్యాంటీన్ బ్లాక్‌నకు ప్రస్తుత లీజుదారుడైన శ్రీ ఆలపాటి శ్రీరాం గారి పేరు తొలగించి శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్3-119826 / 2011)

7/394- విజయవాడ 1టౌన్ ప్రాంతము సర్కిల్-1 పరిధిలో గల 38వ డివిజను నందు కోమల విలాస్ జంక్షను నుండి గణపతిరావు రోడ్డు జంక్షను వరకు అండర్ గ్రౌండు డ్రైయినేజి (U.G.D) ట్రంక్ లైన్ వేయుట వలన రోడ్డు పూర్తిగా పాడైనది. గతంలో ఈ రోడ్డు పాత సిమెంటు రోడ్డుగా యున్నది. యు.జి.డి. ట్రంక్ లైను వేయుటకు త్రవ్వినందున దాదాపుగా 80% పైబడి పాత సిమెంటు రోడ్డు ధ్వంసమైనది. కావున ఈ రోడ్డును పటిష్టపరచి పూర్తి స్థాయిలో బి.టి. రోడ్డుగా మార్పుచేసి వేయుటకు రూ.30,26,000/-లతో అంచనా తయారు చేయడమైనది. సదరు బి.టి. రోడ్డు ఏర్పాటు పనిని కార్పొరేషను సాధారణ నిధులతో చేపట్టుటకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. సదరు మొత్తమును తారు రోడ్డు నిర్వహణ కొరకు 2011 - 12 సం.ము బడ్జెట్ నందు చూపిన రూ.1200.00 లక్షల నుండి ఖర్చు చేయనగును.

| | | |
|---|---|---|
| ఎ) 2011-12 సంవత్సరపు బడ్జెట్ నందు తారు రోడ్లు నిర్వహణ కొరకు పొందుపరచిన అంచనా. | .. | రూ.1200.00 లక్షలు |
| బి) ప్రస్తుత పనితో కలిపి ఇప్పటి వరకు చేపట్టవలసిన పనుల విలువ. | .. | రూ. 30.26 లక్షలు |
| ఇంకనూ మిగులు మొత్తము | .. | రూ.1169.74 లక్షలు |

(Rc.E6-118558 / 2011)

8/395- సర్కిల్-2 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసులు మరియు ఫైర్ డిపార్టుమెంట్ నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు రూ.49.19 లక్షలు స్థాయీ సంఘము తీర్మానము నెం.91, తేది.23-12-2010లో మంజూరు చేసియున్నారు. సదరు మంజూరు కాలము 31-03-2011తో ముగిసినది.

సర్కిల్-2 పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకంలో అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపు లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిప్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల, ఫైర్ డిపార్టుమెంట్ నిర్వహణకు మరియు ఎక్సెల్ ప్లాంట్ నందు కాపలాదార్ల

కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత SSR ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | సర్కిల్-2 | వాటర్ సప్లై, యు.జి.డి. (స్కిల్డ్) | 15 | 361.20 | 5,418.00 |
| 2 | | వాటర్ సప్లై, యు.జి.డి.(సెమీ స్కిల్డ్) | 25 | 331.80 | 8,295.00 |
| 3 | | వాటర్ సప్లై, యు.జి.డి.(అన్-స్కిల్డ్) | 86 | 274.40 | 23,598.40 |
| 4 | | ఫైర్ డిపార్ట్‌మెంట్ (అన్ స్కిల్డ్) | 4 | 274.40 | 1,097.60 |
| 5 | | ఎక్సెల్ ప్లాంట్ (అన్ స్కిల్డ్) | 3 | 274.40 | 823.20 |
| **మొత్తము** | | | 133 | | **39,232.20** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 1,863.52 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 5,339.50 |
| **మొత్తము** | | | | | **46,435.22** |

91 రోజులకు కావలసిన మొత్తము (రూ.46,435.22 x 91 రోజులు) = రూ.42,25,605.02

= రూ.42.26 లక్షలు

సర్కిల్-2 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల, ఫైర్ డిపార్ట్‌మెంటు మరియు ఎక్సెల్ ప్లాంట్ నిర్వహణ కొరకు 93 నెం.ల మజ్దూర్లు, 15 నెం.ల స్కిల్డ్, 25 నెం.ల సెమీ స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకుగాను వారి వేతనములు ది.1-04-2011 నుండి 30-06-2011 వరకు 91 రోజులకు సుమారు రూ.42.26 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.42.26 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E11-112876 / 2011).

9/396- విజయవాడ నగరపాలక సంస్థలో గ్రేడ్-2 వర్కు ఇన్‌స్పెక్టర్లుగా పనిచేయుచూ ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.370, తేది.04-08-1984 ననుసరించి గ్రేడ్-II నుండి గ్రేడు-I వర్కు ఇన్‌స్పెక్టరుగా పదోన్నతి పొందుటకు సరిపడు లెంగ్త్ ఆఫ్ సర్వీసు పూర్తి చేసిన ఈ దిగువ తెలిపిన 14 మంది గ్రేడ్-II వర్కు ఇన్‌స్పెక్టరులు పై ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి తమకు గ్రేడ్-1 వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా స్టెప్ అప్ ప్రమోషన్ యిప్పించవలసినదిగా కోరినారు.

| వ. నెం | కోడ్ నెం | వర్కు ఇన్‌స్పెక్టరు పేరు సర్వశ్రీ | ప్రస్తుతము ఉన్న గ్రేడు మరియు తేది | | స్టెప్ అప్ ప్రమోషను ఇవ్వవలసిన గ్రేడు మరియు తేది | |
|---|---|---|---|---|---|---|
| 1 | 3762 | జి.ఆర్.కె.ప్రసాద్ | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 2 | 3763 | జె.పి.రాఘవులు | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 3 | 3764 | యం.డి.అక్బర్ | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 4 | 3765 | కె.యస్.సునీల్ | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 5 | 3769 | ఆర్.పిచ్చయ్య | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 6 | 3771 | టి.కిరణ్ కుమార్ | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 7 | 3772 | సి.హెచ్.రామకోటేశ్వరరావు | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 8 | 3774 | ఎ.వి.రామాంజనేయులు | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 9 | 3778 | సి.హెచ్.దశమంతరావు | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 10 | 3779 | కె.కృష్ణ | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 11 | 3780 | కె.శివ ప్రసాద్ | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 12 | 3781 | యు.శివయ్య | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 13 | 3782 | కె.నాగేశ్వరరావు | గ్రేడు-2 | 02-09-1996 | గ్రేడు-1 | 03-09-2006 |
| 14 | 4234 | యస్.శ్రీరాములు | గ్రేడు-2 | 23-07-2000 | గ్రేడు-1 | 24-07-2010 |

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.370, తేది.04-08-1984 ననుసరించి ప్రమోషను గ్రేడుకు సరిపడు లెంగ్త్ ఆఫ్ సర్వీసు పూర్తి చేసిన వివిధ గ్రేడులలోని వర్కు ఇన్స్పెక్టరులకు తదుపరి గ్రేడుకు స్టెప్ అప్ ప్రమోషను స్కేలు వర్తింపజేయవలసియున్నది.

ఇంతకుమునుపు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.114, ది.26-06-2008 మరియు 345, ది.12-11-2009 నందు 43+34 మంది వర్కు ఇన్స్పెక్టర్లకు వారి వారి అర్హతలనుబట్టి స్టెప్ అఫ్ ప్రమోషను గ్రేడు కల్పించబడినది.

యఫ్.ఆర్.22 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.(P) No.362, Dt.28-10-1994 ననుసరించి తదుపరి గ్రేడు నందు స్టెప్ అప్ ప్రమోషన్ స్కేలు పొందిన ఉద్యోగులకు 8,16,24, సంవత్సరముల స్పెషల్ ప్రమోషన్ స్కేలు పొందుటకు అవకాశము లేనందున పై పట్టికలో తెలియజేయబడిన 14 మంది, మరియు స్థాయీ సంఘము తీర్మానము నెం.114 తేది.26-6-08 మరియు నెం.345, తేది.12-11-09ల నందు స్టెప్ అప్ ప్రమోషన్ స్కేలు పొందిన 77 మంది వర్కు ఇన్స్పెక్టరులకు 8, 16, 24 సంవత్సరముల స్పెషల్ ప్రమోషన్ స్కేలు ద్వారా పొందిన వేతన సవరణ మొత్తములు ఉపసంహరించుచూ పైన తెలుపబడిన 14 మంది వర్కు ఇన్స్పెక్టరులకు గ్రేడు-2 నుండి గ్రేడ్-1 వర్కు ఇన్స్పెక్టరులుగా వారి వారి పేర్లకు ఎదురుగా తెలియజేయబడిన తేదీ నుండి స్టెప్ అప్ ప్రమోషన్లు కల్పించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (Rc.C5-150693 / 2010).

10/397- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా విజయవాడ నగరములో పట్టణ పేదరిక నిర్మూలన నిమిత్తము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు ది.6-4-2007 వ తేదిన జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.414 ద్వారా మునిసిపల్ ఏరియాలలో పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ ఇందిరా క్రాంతి పథము (IKP) అర్బన్ ఏర్పాటు చేయడమైనది.

విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరా క్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపర్చుటకు మరియు ఇతర ప్రభుత్వ వెల్ఫేర్ కార్యాక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (యు.సి.డి) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిపై స్థాయీ సంఘము తీర్మానము నెం.293, తేది: 17-3-2011 ప్రకారము ఈ దిగువ తెల్పిన 6 కమ్యూనిటీ ఆర్గనైజర్లను నెలకు గౌరవ వేతనము రూ.5000 + 500 FTA మొత్తము రూ.5500/-లు చెల్లించు పద్ధతిపై ఎంపిక చేయుటమైనది.

| వ. నెం. | కమ్యూనిటీ ఆర్గనైజరు పేరు | కాంట్రాక్టు కాలము (11 నెలలు) | నెలకు గౌరవ వేతనం రూ. |
|---|---|---|---|
| 1 | జంగాల సునీత | 21-4-2011 నుండి 20-3-2012 | 5000 + 500 FTA |
| 2 | పినపాటి నాగలక్ష్మి | 21-4-2011 నుండి 20-3-2012 | 5000 + 500 FTA |
| 3 | కోట్చర్ల విజయ భవాని | 21-4-2011 నుండి 20-3-2012 | 5000 + 500 FTA |
| 4 | పగిడిపల్లి కిరణ్మయి | 21-4-2011 నుండి 20-3-2012 | 5000 + 500 FTA |
| 5 | దేవత్ జ్యోతి | 21-4-2011 నుండి 20-3-2012 | 5000 + 500 FTA |
| 6 | కంభాల బాబు | 21-4-2011 నుండి 20-3-2012 | 5000 + 500 FTA |

పై తెల్పిన 6 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సేవలను ది.21-4-2011 నుండి 20-3-2012 వరకు అనగా 11 నెలల కాలముపాటు ఉపయోగించుకొనుచూ గౌరవ వేతనము కృష్ణా జిల్లా సమాఖ్య ద్వారా ఈ దిగువ తెలిపిన విధముగా చెల్లించవలసియున్నది.

5000+500 FTA x 11 నెలలు x 6 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు = రూ.3,63,000-00

కనుక పై పేర్కొనిన విధముగా 11 నెలలకు బడ్జెట్ మొత్తము రూ.3,63,000-00లు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకుగాను ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U1-112468 / 2011)

11/398- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులకు మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్‌బుల్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుట మరియు తద్వారా వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధిపరచుటకుగాను విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు మరియు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం కాంప్లెక్స్ 2వ అంతస్తు నందు రెండు శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయడమైనది.

పై తెల్పిన రెండు శిక్షణా కేంద్రములు నిర్వహించుటకు ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా శ్రీ కె.సత్యనారాయణ మరియు అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్‌గా శ్రీమతి కె.వెంకట కనకదుర్గ గార్లను నెలకు గౌరవ వేతనము వరుసగా రూ.7000/- మరియు రూ.5000/-లపై పూర్తిగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకుగాను ఎంపిక చేయడమైనది.

శ్రీ కె.సత్యనారాయణ మరియు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ అను వార్ల సేవలను ది.1-3-2011 నుండి 31-01-2012 వరకు అనగా 11 నెలల కాలము ఉపయోగించుకొనుటకు మరియు వారి గౌరవ వేతనమునకు అగు ఖర్చు రూ.7,000/- + రూ.5,000/- x 11 నెలలు = Rs.1,32,000/-లు అందుబాటులో గల SJSRY నిధుల నుండి కేటాయించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.యు4-16388 / 04)

12/399- శ్రీ షేక్ అజీజ్, ఆఫీసు సబార్డినేట్, కోడ్ నెం.0578 వారు ది.15-3-2011న గల అర్జీ నందు తన భార్య శ్రీమతి షేక్ కరీమున్నీసా కు ఎడమ కన్ను కాటరాక్టు ఆపరేషను వైద్యము నిమిత్తము శ్రీదేవి కంటి హాస్పటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.17,200/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.ఓ.సి. నెం.1466/G6-1, తేది.04-5-2011 నందు శ్రీ షేక్ అజీజ్, ఆఫీసు సబార్డినేట్, కోడ్ నెం.0578కు రూ.7,200/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.7,200/-లను (ఏడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ షేక్ అజీజ్, ఆఫీసు సబార్డినేట్, కోడ్ నెం.0578 వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. **(Rc.C7-112176 / 2011).**

13/400- శ్రీ యం. ప్రకాశరావు, బిల్లు కలెక్టరు వారు ది.04-3-2011న గల అర్జీ నందు వారి ఎడమ కన్నునకు కేటరాక్టు ఆపరేషన్ వైద్యము నిమిత్తము చైతన్య కంటి హాస్పటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా ది.11-02-2011 నుండి ది.12-02-2011 వరకు హాస్పిటల్ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.14,000/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.ఓ.సి. నెం.1465/G6-1, తేది.30-4-2011 నందు శ్రీ యం. ప్రకాశరావు, బిల్లు కలెక్టరుకు రూ.7,200/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.7,200/-లను (ఏడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ యం. ప్రకాశరావు, బిల్లు కలెక్టరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

**(Rc.C7-110502 / 2011).**

14/401- శ్రీపి.సత్యకుమార్, బిల్లు కలెక్టరు తన అర్జీ ది.28-1-2011 నందు ది.20-12-2010 నుండి ది.21-12-2010 వరకు మరియు 10-1-2011 నుండి 11-1-2011 వరకు ట్రీట్‌మెంటు నిమిత్తము ఆంధ్రా హాస్పటల్స్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి Treatment for Metastatic Carcinoma Lung అను ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.53,753/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పంపగా, డైరక్టరు, మెడికల్ ఎడ్యుకేషన్ హైదరాబాదు వారు వారి యొక్క లేఖ యల్.డిస్. నెం.7550/(1)/యం.ఎ.-సి/2011, ది.26-4-2011 నందు శ్రీ పి.సత్యకుమార్, బిల్లు కలెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.48,378/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం.అండ్ యఫ్. డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 / జి.ఓ. యం.యస్. నెం. 397, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.14-11-2008ల ననుసరించి సిపార్సు చేసినారు.

డైరక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.48,378/-లను (నలుబది ఎనిమిది వేల మూడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి.సత్యకుమార్, బిల్లు కలెక్టరు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

**(Rc.C7-161167/2010).**

15/402- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 2009 - 10 సంవత్సరములో 7000 వీధి కుక్కలకు ఏనిమల్ వెల్ఫేర్ బోర్డు వారిచే గుర్తింపు పొందిన సంస్థల ద్వారా వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు మరియు రేబిస్ నిరోధక టీకాలు (ఎ.బి.సి ప్రోగ్రాము) అమలు చేసిన విషయము మరియు అందు నిమిత్తము రూ.29,05,000/-లు ఖర్చు చేయబడిన విషయము తెలియజేయుచూ వాటి వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

| వరుస నెం. | సంవత్సరము | సంస్థ పేరు | వీధి కుక్కల సంఖ్య | ఖర్చు రూ. |
|---|---|---|---|---|
| 1 | 2009 | ఏనిమల్ వెల్ఫేర్ సొసైటి, హైదరాబాదు | 3000 | 14,25,000 |
| 2 | 2009 | కేశవ్ మెమోరియల్ ఫౌండేషన్, హైదరాబాదు | 4000 | 14,80,000 |
| | | మొత్తము | 7000 | 29,05,000 |

ప్రస్తుతము సదరు ఆపరేషన్ చేయబడిన వీధి కుక్కలకు రీ-వ్యాక్సినేషన్ చేయవలసిన అవసరము వున్నందున అంతేకాకుండా మిగిలిన కుక్కలు మరియు పరిసర గ్రామముల నుండి వలస వచ్చిన కుక్కలకు కూడా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు మరియు రేబిస్ నిరోధక టీకాలు (ఏ.బి.సి ప్రోగ్రాము) చేయించవలసిన ఆవశ్యకత ఉన్నందున అందు నిమిత్తము సుమారుగా రూ.11,50,000/-లు ఖర్చు అగునని అంచనా వేయటమైనది. దాని వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయటమైనది.

| వరుస నెం. | అంశము | వీధి కుక్కల సంఖ్య | ఒక వీధి కుక్కకు అగు వ్యయము రూ. | మొత్తము వ్యయము రూ. |
|---|---|---|---|---|
| 1 | వ్యాక్సినేషన్ | 7000 | 50 | 3,50,000 |
| 2 | ఏ.బి.సి ఆపరేషన్స్ | 2000 | 400 | 8,00,000 |
| మొత్తము | | | | 11,50,000 |

పై తెలుపబడిన విధముగా వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు మరియు వ్యాక్సినేషన్ చేయుటకుగాను అగు వ్యయము రూ.11,50,000/-లు మంజూరు చేయుటకుగాను స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.No.F4-124751 / 2011)

16/403- శ్రీ పి. చెన్నయ్య, రిటైర్డు చైన్‌మెన్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.2896/ఎం.సి./31/2010-11, తేది: 21-04-2011 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషన్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.3,35,299/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.8,525/-ల నుండి రూ.3,410/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.5,115/-లు చెల్లించబడును.

కావున సదరు కమ్యూటెడ్ పింఛను లాభములను శ్రీ పి. చెన్నయ్య, రిటైర్డు చైన్‌మన్ వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్థావన చదవడమైనది. (ఆర్.సి.సి.11-154641 / 2011)

17/404- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.ఓ.సి. నెం.2874/ఎం.సి./27/2010-11, తేది: 20-04-2011 నందు శ్రీ కఠారి గాంధీ, ది.30-06-2010న రిటైరైన పి.హెచ్. వర్కరునకు కమ్యుటేషన్ పింఛను లాభములు ఈ క్రింది విధముగా నిర్ణయించినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.2,60,963/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.6,635/-ల నుండి నెలకు రూ.2,654/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.3,981/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన పింఛను లాభములు శ్రీ కఠారి గాంధీ, రిటైర్డు పి.హెచ్.వర్కరు వారికి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-148008 / 2010)

18/405- శ్రీ నోమి అప్పారావు ది.6-12-2009న చనిపోయిన పి.హెచ్. వర్కరు యొక్క భార్య శ్రీమతి నోమి లక్ష్మికి జిల్లా ఆడిట్ అధికారి వారి లేఖ నెం.ఎస్.ఏ.2952/MC/34/2011-12, తేది: 23-4-2011 నందు కుటుంబ పింఛను లాభములు యీ క్రింది విధముగా నిర్ణయించినారు :

1. మరణ పారితోషికము రూ.60,075/-లు ఒకే మొత్తముగాను
2. కుటుంబ పింఛను రూ.3,338/-లు చొప్పున ది.7-12-2009 నుండి 6-12-2016 వరకు,
3. సాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.2,003/-లు చొప్పున ది.7-12-2016 నుండి మరణించు వరకు.

కావున, పై విధముగా కుటుంబ పింఛను లాభములు శ్రీమతి నోమి లక్ష్మికి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-165602 / 2010)

19/406- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.28-05-2011తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

ఎజెండాలోని ............ వ అంశమునకు అనుబంధము:- విజయవాడ నగరపాలక సంస్థ

ది. 28-05-2011వ తేదీతో ముగియు వారాంతమునకు జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ఆదాయ వ్యయాల స్టేట్‌మెంటు మరియు జమా ఖర్చుల వివరములు

| వివరములు | ప్రారంభ నిల్వ ది.01-05-2011 నుండి(రూ.) | ఆదాయము (రూ.) | మొత్తము (రూ.) | వ్యయము (రూ.) | అంత్య నిల్వలు ది: 28-05-2011 వరకు(రూ.) |
|---|---|---|---|---|---|
| 1) జనరల్ ఫండ్స్ | 37,46,738-00 | 9,30,99,946-00 | 9,68,46,684-00 | 9,22,43,724-00 | 46,02,960-00 |
| 2) విద్య ఫండ్స్ | 10,79,018-00 | 3,58,28,036-00 | 3,69,07,054-00 | 3,48,57,306-00 | 20,49,748-00 |
| 3) యల్.సి.యస్.ఫండ్స్ | 8,20,686-00 | -- | 8,20,686-00 | -- | 8,20,686-00 |
| 4) యం.పి.గ్రాంటు ఫండ్స్ | 5,27,935-00 | -- | 5,27,935-00 | -- | 5,27,935-00 |
| 5) యస్.జె.యస్.ఆర్.వై.ఫండ్స్ | 27,681-00 | -- | 27,681-00 | -- | 27,681-00 |
| 6) పావలా వడ్డీ | 35,01,500-00 | -- | 35,01,500-00 | -- | 35,01,500-00 |
| 7) బాలికా సమృద్ధి పథకము | 67,750-00 | -- | 67,750-00 | -- | 67,750-00 |
| 8) ఎస్క్రో ఎక్కౌంట్ | 10,806-00 | -- | 10,806-00 | -- | 10,806-00 |
| 9) ఎ.పి.యు.ఆర్.ఎం.ఎస్.పి., | 279-00 | -- | 279-00 | -- | 279-00 |
| 10) పి.ఎఫ్. అక్కౌంటు | 1,45,97,247-00 | -- | 1,45,97,247-00 | 92,96,927-00 | 53,00,320-00 |
| 11) యు.జి.డి.అక్కౌంటు General | 1,63,562-00 | 11,20,570-00 | 12,84,132-00 | 11,59,749-00 | 1,24,383-00 |
| 12) 12th ఫైనాన్స్ సాలిడ్ వేస్ట్ | 68,713-00 | -- | 68,713-00 | -- | 68,713-00 |
| 13) WATER SUPPLY General | 1,97,507-00 | 2,94,406-00 | 4,91,913-00 | -- | 4,91,913-00 |
| 14) WATER SUPPLY (JNNURM) 35.48 | 27,944-00 | 8,19,301-00 | 8,47,245-00 | 8,19,301-00 | 27,944-00 |
| 15) JNNURM U.G.D. | 4,80,350-00 | -- | 4,80,350-00 | -- | 4,80,350-00 |
| 16) JNNURM S.W. DRAINS 49.12 | 15,316-00 | 3,38,186-00 | 3,53,502-00 | 3,38,186-00 | 15,316-00 |
| 17) JNNURM BSUP (H) 258.74 | 96,885-00 | 30,15,296-00 | 31,12,181-00 | 30,15,296-00 | 96,885-00 |
| 18) JNNURM BSUP 3.70 | 28,847-00 | -- | 28,847-00 | -- | 28,847-00 |
| 19) JNNURM WATER SUPPLY UTILITY 72.31 | 42,389-00 | -- | 42,389-00 | -- | 42,389-00 |
| 20) JNNURM STP | 3,70,849-00 | -- | 3,70,849-00 | -- | 3,70,849-00 |
| 21) JNNURM BSUP, CIRCLE-II 59.83 | 25,552-00 | 5,19,033-00 | 5,44,585-00 | 5,19,033-00 | 25,552-00 |
| 22) JNNURM BSUP - CIRCLE-II & III 26.48 | 618-00 | -- | 618-00 | -- | 618-00 |
| 23) JNNURM BRTS 152.64 | 1,23,017-00 | 3,38,913-00 | 4,61,930-00 | 3,38,913-00 | 1,23,017-00 |
| 24) RAJEEV PALLEBATA | 27,65,814-00 | -- | 27,65,814-00 | -- | 27,65,814-00 |
| 25) JNNURM HOUSING, CIRCLE-I 190.88 | 5,49,138-00 | -- | 5,49,138-00 | -- | 5,49,138-00 |
| 26) REPAIRS TO VAMBAY COLONY 7.73 | -- | -- | -- | -- | -- |
| 27) MUNICIPAL SOLID WASTE 58.05 | -- | 30,17,600-00 | 30,17,600-00 | 30,17,600-00 | -- |
| 28) RESTORATION OF ROADS 36.25 | -- | -- | -- | -- | -- |
| 29) JAKKAMPUDI LAY-OUT | 3,18,57,061-00 | -- | 3,18,57,061-00 | 1,25,96,523-00 | 1,92,60,538-00 |
| 30) NORTHERN PART OF VJA.CITY 178.15 | -- | -- | -- | -- | -- |

## ది.01-05-2011 నుండి ది.28-05-2011తో ముగియు కాలమునకు జమా ఖర్చుల పట్టిక

| జమలు :- | | రూ. |
|---|---|---|
| పన్నులు | .. | 1,24,38,044-00 |
| ఇతర జమలు | .. | 3,51,61,902-00 |
| స్టాంపు డ్యూటీ | .. | 4,55,00,000-00 |
| మొత్తము : | | 9,30,99,946-00 |

| ఖర్చులు :- | | రూ. |
|---|---|---|
| ఉద్యోగుల జీతములు | -- | 1,52,87,562-00 |
| పి.హెచ్. వర్కర్ల జీతములు | -- | 1,49,48,570-00 |
| ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు | -- | 7,26,754-00 |
| రిటైర్డ్ ఉద్యోగుల జి.ఐ.ఎస్. రికవరీలు | -- | 21,864-00 |
| డ్వాక్వా గ్రూపుల బిల్లులు | -- | 1,50,36,431-00 |
| టైమ్ స్కేల్ ఎన్.ఎం.ఆర్స్ జీతములు | -- | 11,65,031-00 |
| స్కూలు కంటింజెంట్ జీతములు | -- | 2,25,237-00 |
| కోచ్‌ల రెమ్యూనరేషన్ | -- | 60,869-00 |
| ఆయిలు బిల్లులు | -- | 24,16,730-00 |
| హెల్త్ సెక్షన్ బిల్లులు | -- | 20,41,710-00 |
| ఇంజనీరింగ్ సెక్షన్ సి బిల్లులు | -- | 10,79,210-00 |
| హార్టికల్చర్ సెక్షన్ బిల్లులు | -- | 81,159-00 |
| టౌన్ ప్లానింగ్ సెక్షన్ సి బిల్లులు | -- | 5,74,904-00 |
| ఉద్యోగుల సర్వీసు రికవరీలు (కోర్టు రికవరీ) | -- | 2,45,186-00 |
| వెహికల్ హైర్ ఛార్జీలు | -- | 1,63,407-00 |
| అడ్వర్‌టైజ్‌మెంట్ ఛార్జీలు | -- | 1,64,093-00 |
| వెహికల్స్ టాక్సేషన్ | -- | 5,18,392-00 |
| కాంట్రాక్టు లేబర్ బిల్లులు | -- | 37,86,572-00 |
| ఫోను బిల్లులు | -- | 4,02,648-00 |
| ఉద్యోగుల I.T. చెల్లింపులు | -- | 29,88,562-00 |
| U.C.D. Section బిల్లులు | -- | 1,25,000-00 |
| A.P.S.P.D.C. Development ఛార్జీలు | -- | 7,33,178-00 |
| మట్టి ఖర్చులు | -- | 1,50,000-00 |
| పోస్టల్ స్టాంపుల కొనుగోలు | -- | 5,000-00 |
| కాంట్రాక్టు వేతనములు | -- | 7,60,555-00 |
| వాయిస్ బిల్లులు | -- | 29,500-00 |
| కాంట్రాక్టర్ల వర్కు బిల్లులు | -- | 13,71,628-00 |
| కాంట్రాక్టర్స్ I.T. బిల్లులు | -- | 4,34,096-00 |
| కాంట్రాక్టర్స్ వ్యాట్ | -- | 70,734-00 |
| పి.ఆర్.ఓ. సెక్షన్ బిల్లులు | -- | 36,758-00 |

| | | |
|---|---|---|
| వెహికల్ డిపో బిల్లులు | -- | 7,060-00 |
| లీగల్ ఛార్జీలు | -- | 16,862-00 |
| HTCC మరియు LTCC ఛార్జీలు | -- | 1,57,05,940-00 |
| పెన్షన్ ఖర్చు | -- | 1,08,62,522-00 |
| **మొత్తము** : | | **9,22,43,724-00** |

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

## పు ర  ప రి పా ల నా  శా ఖ

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ,
వి జ య వా డ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది:      -06-2011

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశములు - తీర్మానములు- పంపుట - గురించి.

-:-

ది.04-06-2011 న జరిగిన స్థాయీ సంఘ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,,    కమీషనరు గారికి.

### ది.04-06-2011న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు

1/388 - ఆమోదించడమైనది.

2/389 - ఆమోదించడమైనది.

3/390 - ప్రక్కనున్న ప్రయివేటు షాపుల అద్దె విలువను తనిఖీచేసి తదుపరి ప్రస్తుతము అద్దె విలువను నిర్ణయించుట చేయవలసినదిగా ఆదేశించుచూ, G.O.Ms.No.120 M.A. & U.D., dt.31-3-2011 ప్రకారము మాత్రమే చేయుటకు ఆమోదించడమైనది.

4/391 - (1) NTR షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి ఇంకనూ నిర్మాణము పూర్తి చేయనందున మరియు బిల్డింగ్ రూల్సుకు విరుద్దముగా ఉన్నందున ప్రొటెక్ట్ చేయుటకు ఇతర మార్గములను చూడవలసినదిగా ఆదేశించటమైనది.

(2) దర్శిపేట షాపింగ్ కాంప్లెక్స్ స్లమ్ ఏరియాలో ఉన్నందున ప్రతిపాదనలోని గుడ్‌విల్ కంటే ఎక్కువ రాదని సంబంధిత అధికారులు తెలియచేసినందున ఆమోదించడమైనది.

(3) కృష్ణలంక షాపింగ్ కాంప్లెక్స్ మరియు బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్‌లలోని షాపులను లీజుకు యిచ్చుటకు ఆమోదించడమైనది.

5/392 - ప్రక్కనున్న ప్రయివేటు షాపుల అద్దె విలువతో ప్రతిపాదిత షాపుల అద్దె విలువ సమానము అని తనిఖీచేసి సర్టిఫికెట్‌తో తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించడమైనది.

6/393 - లీజు కాల పరిమితి ముగిసినందున ముందుగా కాల పరిమితి పొడిగింపు చేసుకొననందున, పేరు మార్పును పున: పరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది. మరియు ది.14-06-2011న జరుగబోవు సమావేశమునకు 12 సం.ముల లోపల వున్న షాపింగ్ కాంప్లెక్స్‌లు, 12 సం.ముల పైబడి ఒకే లీజు క్రింద వున్నటువంటి ప్రభుత్వ ఉత్తర్వులలో వున్నవి, లేనివి విడి విడిగా వివరములతో సమావేశమునందు సమర్పించవలసినదిగా ఆదేశించటమైనది.

7/394 - JNNURM క్రింద UGD పనులకై త్రవ్వబడిన రోడ్డులు రెస్టోరు చేయుటకు DPRలో సదుపాయములు లేవని C.E., గారు తెలిపినందున ఈ రోడ్డులను జనరల్ ఫండ్స్ నుండి అనుమతి కోరినందున ఆమోదించడమైనది (అయితే తదుపరి సమావేశమునకు (1) త్రవ్వబడిన రోడ్లు, (2) రెస్టోరు కావలసిన రోడ్లు (3) ఇంకనూ రెస్టోర్ కావలసిన రోడ్లు, వాటి పొడవు వగైరా వివరములతో తదుపరి సమావేశమునందు వుంచుటకు ఆదేశించటమైనది)

8/395 - ఆమోదించడమైనది.
9/396 - ఆమోదించడమైనది.

10/397 - ఆమోదించుచూ, మెప్మా వారి నుండి రియింబర్సుమెంటు కోరుట కొరకు ప్రభుత్వము వారిని కోరుటకు తీర్మానించడమైనది.

11/398 - వాయిదా వేయుచూ, పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందు వుంచుటకు తీర్మానించడమైనది.

12/399 నుండి 18/405 వరకు - ఆమోదించడమైనది.

19/406 - రికార్డు చేయడమైనది.
1) పావలా వడ్డీ ఖర్చులు త్వరితగతిన అమలు చేయుటకు ఆదేశించటమైనది.
2) రాజీవ్ పల్లెబాట సంబంధించిన ఫండ్స్ వివరములు తదుపరి సమావేశము నందు వుంచుటకు ఆదేశించటమైనది.

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //